# గోదావరి స్థానాల ఘాట్ వద్ద అమానుష ఘటన భక్తుడిపై దాడి

- **ఇలాంటి సంఘటనతో పవిత్ర పుణ్యక్షేత్రం భద్రాద్రికి ఖ్యాతికి మాయని మచ్చ.**
- **పోలీస్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలి**

**భద్రాచలం, సెప్టెంబర్ 25: (డిడి 9 వార్త)**



భద్రాచలం గోదావరి స్నాన ఘాట్ వద్ద ఇవాళ ఉదయం అత్యంత దారుణమైన అమానుష ఘటన చోటుచేసుకుంది.

**వివరాల్లోకి వెళితే :**

భద్రాచలం స్థాన ఘట్టాల వద్ద ఒక వృద్ధురాలితో దుకాణదారుడు సుధాకర్ అనే వ్యక్తి మద్యం మత్తులో దురుసుగా ప్రవర్తిస్తున్న సమయంలో అక్కడికి కుటుంబ సభ్యులతో వచ్చిన ఆంజనేయులు (మిర్యాలగూడ వాసి) భక్తుడు , వృద్ధురాలతో గొడవ జరుగుతున్న దానిని గమనించి ఆ గొడవ ఆపుదామని అడ్డుకోగా మద్యం మత్తులో ఉన్న సుధాకర్ అనే వ్యక్తి ఆంజనేయులు ను తలపై రాయితో మోది అసభ్యకర పదజాలాలతో క్రరతో దాడి చేశాడు. ఈ క్రమంలో ఆంజనేయులకు తల పగిలి రక్తస్రావం అయింది. ఇది చూసిన భార్య పిల్లలు భయభ్రాంతులై కన్నీరు పెట్టుకున్నారు. చుట్టుపక్కల వారు ప్రశ్నిస్తే దాడికి దిగిన వ్యక్తి నా పేరు సుధాకర్ నేనిక్కడే దుకాణదారున్ని మీ ఇష్టం ఏం చేసుకుంటారో చేసుకోండి పోలీస్ కేసు పెట్టుకుంటే పెట్టుకోండి అని దూషిస్తూ చుట్టుపక్కల వారిని కూడా భయభ్రాంతులకు గురి చేశాడు.

స్థానిక గోదావరి నది వద్ద ఉన్న స్విమ్మర్ కరుకు ప్రసాద్ గమనించి 100 కు ఫోన్ చేసి సమాచారం అందించి దాడిలో గాయపడిన ఆంజనేయులను చికిత్స కోసం ప్రభుత్వ ఆసుపత్రికి స్వయంగా తీసుకెళ్లాడు. గాయపడ్డ వ్యక్తి వెంటనే హాస్పిటల్ కి తీసుకెళ్లినా కరకు ప్రసాద్ ను పట్టణ ప్రజలు పోలీసు అధికారులు ప్రశంసించారు.

దక్షిణ భారతదేశంలోనే ప్రసిద్ధిగాంచిన భద్రాచలం పుణ్యక్షేత్రానికి పలు రాష్ట్రాల నుండి భక్తులు రోజు కొన్ని వందల మంది దర్శనం కోసం భద్రాచలానికి వస్తుంటారు.ముందుగా గోదావరి నది వద్దకు వెళ్లి స్థానాలు ఆచరించి తర్వాత దర్శనం చేసుకుంటారు. ఈ తరుణంలో గోదావరి నది ఒడ్డున వ్యాపారాలు చేసుకుంటున్న కొంతమంది భక్తులపై చాలా దురుసుగా ప్రవర్తిస్తూ దాడులకు పాల్పడుతున్నారు. గతంలో కూడా ఇలాగే ఇప్పుడు దాడికి దిగిన సుధాకర్ పై అనేక కేసులు ఉన్నాయి. అయినా కూడా సుధాకర్ ప్రవర్తనలో తీరు మారలేదు.

**పోలీసులకు ఫిర్యాదు**

దాడికి గురైన భక్తుడు చికిత్స అనంతరం దాడి చేసిన యువకుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ స్థానిక పోలీస్ స్టేషన్‌కు కుటుంబసభ్యులతో ఫిర్యాదు చేయడానికి వెళ్లినట్లు సమాచారం.

**దాడిని తీవ్రంగా ఖండిస్తున్న భక్తులు ప్రజలు**

పవిత్ర పుణ్యక్షేత్రంలో, పవిత్ర స్నానాలు ఆచరిస్తున్న భక్తులపై ఇలాంటి దాష్టీకం, ముఖ్యంగా చిన్నారుల ఎదుటే దాడికి పాల్పడడం అత్యంత శోచనీయం ఖండించదగ్గ విషయం. పర్యాటకులు, భక్తులు అధిక సంఖ్యలో వచ్చే ప్రాంతంలో, వారి భద్రతకు, వ్యాపారుల అడ్డగోలు ధరల నియంత్రణకు అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

ఇలాంటి ఘటనలు మరల పునరావృతం కాకుండా ఉండాలంటే దాడి చేసిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

గతంలో ఇలాంటి సంఘటనలు అనేకం చోటుచేసుకున్నాయి. అయినా అక్కడ ఉన్న దుకాణదారులలో మారని తీరు. ఇకనైనా అధికారులు స్పందించి దూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకునెల స్థాన ఘట్టాల వద్ద పోలీస్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని పలువురు భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



# ఎనిమిది మందిని కాపాడిన ఎన్ డి ఆర్ ఏ సిబ్బంది

- **ప్రాణాలు అరిచేతులు పెట్టుకొని ఉన్నం**
- **అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దు**
- **తడిచివున్న కరెంటు పోల్స్ ముట్టుకోవద్దు సీఐ శ్రీనివాస్**

**కన్నాయిగూడెం/ఏటూర్ నాగారం: సెప్టెంబర్ 25( డిడి9 వార్త)**

కన్నాయిగూడెం మండలంలోని గత మూడు రోజుల నుండి భారీగా కురుస్తున్న వర్షాల కురుస్తున్నాయి బుధవారం రోజున కన్నాయిగూడెం మండలనికి చెందిన(చిట్యాల )మల్కాపల్లి, గ్రామానికి చెందిన ఆరుగురు, బుట్టాయిగూడెం గ్రామానికి చెందిన ఇద్దరు మొత్తం ఎనిమిది మంది సర్వాయి అడవి ప్రాంతానికి వెళ్లారు.ఆ సమయంలో భారీ వర్షం భారీ వర్షం కురవడంతో భారీగా వరదలు రావడంతో వారు ఊరులోకి రాని పరిస్థితిలో వారి చరవాని ద్వారా స్థానిక దగ్గరి ఊరు బుట్టాయిగూడెం గ్రామానికి చెందిన వ్యక్తులకు సమాచారం ఇవ్వడంతో మంత్రి సీతక్కకి చరవాణిలో విషయం తెలియపరచడంతో సీతక్క అత్యవసరంగ స్పందించి ములుగు జిల్లా కలెక్టర్ కి సమాచారం ఇవ్వడంతో వెంటనే హై రిస్క్ టీం ఎన్ డి ఆర్ ఏ బృందం బోటు తో కలిసి స్థానిక సీఐ శ్రీనివాస్ ఏటూరునాగారం నుండి బోటును తీసుకోని కన్నాయిగూడెం మండలనికి రావడం జరిగింది. మండల తహసీల్దార్ సర్వర్, స్థానిక ఎస్సై వెంకటేష్, మండల కాంగ్రెస్ ఇంచార్జి జాడి రాంబాబు తో కలిసి హై రిస్క్ టీంని ప్రమాదంలో అవతల ఒడ్డున ఇరుక్కున వారి దగ్గరకు పంపిచి బోటు ద్వారా ఎనిమిది మంది ని కాపాడి సురక్షిత ప్రాంతానికి తరలించడం జరిగింది. ప్రమాదం నుండి బయట పడ్డ వారు శోకంతో మాట్లాడుతూ మాకోసం ఇంత రిస్క్ తీసుకోని మమ్మల్ని రక్షించిన వారందరికీ చేతులెత్తి జోడిం నమస్కారం చేస్తున్నాం అన్నారు.కష్టంగా ఎంతో రిస్క్ తీసుకొని మాకోసం మీలో ఒకరు అనికొని రక్షించిన సీఐ శ్రీనివాస్ కి మండల కాంగ్రేస్ ఇంచార్జి జాడి రాంబాబు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేసారు.సీఐ శ్రీనివాస్ మాట్లాడుతూ గత మూడు రోజుల నుండి ఎడతెరువు లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఇంకో మూడు రోజుల పాటు అల్పాపిడనం ఉంది కావునా ములుగు జిల్లాలోని ఎవరు కూడా అత్యవసరం అయితే తప్ప బయటకు రావద్దు చిన్న పిల్లల పట్ల,కరెంట్ స్తాంబలా వద్ద తగిన జాగ్రత్తలు తీసుకొని ఎవరు కూడా అశ్రద్దగా ఉండవద్దు ఎవరైనా ఎటువంటి ప్రమాదంలో ఉన్న మాకు సమాచారం ఇవ్వగలరని కన్నాయిగూడెం మండల గ్రామల ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో కన్నాయిగూడెం మండల అధికారులు, గ్రామస్థులు, మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు





# ఎంబిబిఎస్ సీటు సాధించిన నవ్య ను సన్మానించిన ఎంమ్మెల్యే

**వాజేడు,సెప్టెంబర్ 25,(డిడి9 వార్త):**

భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం ఎంబిబిఎస్ సీటు సాధించిన ములుగు జిల్లా వాజేడు మండలానికి చెందిన తల్లడి యశోద,శేషయ్యల కుమార్తె తల్లాడి నవ్య జ్ఞాపిక ను భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు మర్యాదపూర్వకంగా ఆహ్వానించి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. వైద్య రంగంలో ఉన్నత విద్యావకాశాన్ని సొంతం చేసుకున్న నవ్య జ్ఞాపిక భవిష్యత్తులో ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షిస్తూ డాక్టర్ తెల్లం వెంకట్రావు ప్రోత్సహించారు.

ఈ సందర్భంగా ములుగు జిల్లా నాయకులు కాకర్లపూడి విక్రాంత్,తల్లడి పుష్పలత,చెన్నం ఎల్లయ్య,కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొని అభినందనలు తెలియజేశారు.

మారుమూల ప్రాంతాల నుండి ప్రతిభావంతులైన విద్యార్థులు మెరుగైన అవకాశాలను అందుకోవడానికి ప్రభుత్వ పథకాలతో పాటు స్థానిక ప్రజాప్రతినిధుల ప్రోత్సాహం ఎంతో ఉపయుక్తమవుతుందని పలువురు భావించారు.

# దుమ్ముగూడెంలో రోడ్లు, డ్రైనేజీ సమస్యలపై సీపీఎం యుద్ధభేరి!



- **రోడ్లు , డ్రైనేజ్ లు మరమ్మత్తులు చేయకపోతే పెద్ద ఎత్తున ఉద్యమం: మచ్చా వెంకటేశ్వర్లు హెచ్చరిక**

**దుమ్ముగూడెం సెప్టెంబర్ 25 ( డిడి 9 వార్త )**

దుమ్ముగూడెం మండలంలో నెలకొన్న రోడ్లు, డ్రైనేజీ సమస్యల పరిష్కారంపై రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని ఆరోపిస్తూ సీపీఎం (కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా మార్క్సిస్ట్) నాయకులు తీవ్ర స్థాయిలో ఆందోళన చేపట్టారు. మండలంలోని పలు కీలక రోడ్లకు తక్షణమే నిధులు కేటాయించి మరమ్మతులు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు.

**- నిధులు లేక దుమ్ముపట్టిన రోడ్లు**

మండలంలో తూరుబాక నుండి రామకృష్ణ పురం, లక్ష్మీ నగర్ నుండి అచ్యుతపురం, మరియు కాశీనగరం వంటి ప్రాంతాల రోడ్లు తీవ్రంగా దెబ్బతిన్నాయని, వాటికి వెంటనే నిధులు కేటాయించి మరమ్మత్తులు చేపట్టాలని మచ్చా వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని కోరారు. ప్రజా రవాణాకు ప్రధాన మార్గాలైన ఈ రోడ్లు గుంతలమయమై ప్రయాణానికి నరకప్రాయంగా మారాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

**డ్రైనేజీ పూడికతో ఇబ్బందులు**

అదేవిధంగా, దుమ్ముగూడెం గ్రామంలోని డబుల్ బెడ్ రూమ్ ప్రాంతంలో సీసీ రోడ్లపై డ్రైనేజీ పూడికతో ప్రజలు పడుతున్న ఇబ్బందులను ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు. ప్రభుత్వ యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండగా, సీపీఎం ఆధ్వర్యంలోని యలమంచి సీతారామయ్య ట్రస్ట్ చొరవ తీసుకొని పూడికను తొలగించడం సిగ్గుచేటని ఆయన వ్యాఖ్యానించారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ తొలగింపు పనులను మచ్చా వెంకటేశ్వర్లు స్వయంగా పరిశీలించారు.

**ప్రభుత్వం స్పందించకపోతే ఉధృత ఆందోళనలు**

ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి, ప్రజల కనీస అవసరాలైన రోడ్లు, డ్రైనేజీ సమస్యలను పరిష్కరించకుంటే, సీపీఎం ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన పర్యాటాలు, ఉద్యమాలు చేపడతామని మచ్చా వెంకటేశ్వర్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని గట్టిగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి పుల్లయ్య, జిల్లా కమిటీ సభ్యులు యలమంచి వంశీ, మర్మం చంద్రయ్య, యలమంచి శ్రీనుబాబు, బొల్లి సత్యనారాయణ, మాజీ సర్పంచ్ మడే రాజేష్, మాజీ వార్డ్ మెంబర్ సతీష్, తెల్లం ధర్మయ్య, పున్నెం శోభారాణి, వాగే ఖాదర్ బాబు, సోయం వీరాజ్ తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

